TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 246 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.03.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## 60 రోజుల పాటు గడ్డిమందుపై నిషేధం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పారాక్వాట్ గడ్డి మందు అమ్మకాలను 60 రోజుల పాటు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందనీ, నిబంధనలు ఉల్లంఘించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడిలపై రైతులను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమతి లేని హెచ్‌టీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉ ద్యానశాఖ, ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కలుపు నివారణ కోసం వాడే గడ్డిమందును క్షణికావేశంలో తాగి రాష్ట్రంలో ఇప్పటివరకు 1167 మరణించారని తెలిపారు.

అది మనుషుల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర హాని కలిగిస్తోందనీ, ఈ నేపథ్యంలోనే పారాక్వాట్ గడ్డిమందు అమ్మకాలు, నిల్వలు, పంపిణీ, వినియోగంపై తక్షణ నిషేధం విధించామని తెలిపారు. ఆన్‌లైన్ అమ్మకాలపైనా గట్టి నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల 86 మండలాల్లో 31,504 ఎకరాల్లో ప్రాథమికంగా పంట నష్టం జరిగినట్టు అధికారులు నివేదించగా... పూర్తి వివరాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. జూన్, జులై నెలల వరకు యూరియా బఫర్ స్టాక్‌ను వీలైనంత అధికంగా ఉండేలా చూస్తే రైతులకు ఇబ్బంది రాదన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా మార్చడానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించి, ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు నెలల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామానికి చెందిన ఇద్దరు, ముగ్గురు యువకులకు నేల ఆరోగ్యంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ పొందిన స్వచ్ఛంద సేవకులు తమ గ్రామాల్లో కనీసం పది మంది రైతుల భూసార పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి సాయిల్ హెల్త్ వాలంటీర్లను ఎంపిక చేసి వారితో పాటు జిల్లా వ్యవసాయ

అధికారులకు ఈ నెల ఆరు, ఏడు తేదీల్లో ఇక్రిశాట్‌లో శిక్షణ ఇస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోకో నట్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.

ఆయిల్ ఫెడ్ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ ఫార్మ్ గరిమెళ్ళపాడులో ఆయిల్ పామ్ సెకండరీ నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.

ఇక్రిశాట్‌లోని వందెకరాల్లో సెంటర్ అఫ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఆయిల్ పామ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు. అప్పుడే కొడంగల్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వీలుంటుందని తెలిపారు. గద్వాల జిల్లా బీచ్‌పల్లిలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం శుభవార్త




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏండ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026–27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా కందాల ప్రమీల



రామన్నపేట : అమృత్ తెలంగాణ: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా కందాల ప్రమీల, కోకన్వీనర్లుగా శీలం పకీరమ్మ, కొప్పుల రజిత, చీరిక అలివేలు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సమ్మక్క, భూక్యా శ్రీదేవి, బొంతు సమత, ఉమ, ఊర్మిళ, గింజల లక్ష్మి, ఫైళ్ల భారతమ్మ, మోకు భవాని, బచ్చు శ్రీలత, నాగలక్ష్మి, అరుణ, రమాదేవి, బొబ్బ లక్ష్మి, పిట్టల సుభద్ర ఎన్నికయ్యారు. మార్చి 31న యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో జరిగిన మహిళా రైతుల రాష్ట్ర సదస్సులో ఈ ఎన్నిక జరిగింది. ఈ సదస్సులో రైతులు, మహిళా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్టు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ తెలిపారు. ఏప్రిల్ 11న కిసాన్ సభ ఏర్పడి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు, సెమినార్లు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 13న జరిగే ధర్నాలో మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## డిగ్రీ లెక్చరర్ పోస్టుల్లో అక్రమాలకు కుట్ర



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: గ్రూప్–1 తరహాలో డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులను తమవారికే కట్టబెట్టడానికి కాంగ్రెస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు దక్కకుండా ప్రతి నోటిఫికేషన్‌కు ఏదో ఒక జీవో అడ్డంకిగా పెడుతున్నారని ఆరోపించారు. డిగ్రీ లెక్చరర్ల పోస్టుల కోసం వేసిన నోటిఫికేషన్‌కు అడ్డుగా జీవో నంబర్ 4 తెచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ చేసిన వారికి 25 మార్కుల వెయిటేజీ, ఇంటర్వ్యూకు 10 మార్కులంటూ నిబంధనలు తమ వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారని విమర్శించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లే లేకుండా 25 మార్కుల వెయిటేజీ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ మూడేళ్లుగా నిర్వహించకపోవటంతో ఎంతో మందికి అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

డీయస్సీకి జీవో నంబర్ 104, గ్రూప్స్‌కు జీవో నంబర్ 29, పోలీసు ఉద్యోగాలకు జీవో నంబర్ 46, గురుకులాలకు జీవో నంబర్ 81, మహిళా రిజర్వేషన్లు రాకుండా జీవో నంబర్ 4 ను తెచ్చారని కవిత చెప్పారు. గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ ఈ జీవోలను కనీసం సమీక్షించలేదని విమర్శించారు. ప్రభుత్వానికి నిరుద్యోగులకు శాపంగా మారిన జీవోలపై సమీక్షించే సమయం లేదా అని కవిత ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులతో కలిసి ఐక్య పోరాటం చేస్తామని హెచ్చరించారు. 15 లక్షల రేషన్ కార్డులను తొలగించేందుకు చేపట్టిన సర్వేను వెంటనే నిలిపివేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

దళిత క్రైస్తవుల అంశంపై అధ్యయనం

దళితులు క్రైస్తవులైతే వారికి అంతకు ముందున్న ఎస్సీ హోదా రద్దు అవుతుందంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఆ అంశాన్ని అధ్యయనం చేస్తున్నట్టు కల్వకుంట్ల కవిత తెలిపారు. గురువారం మీడియా ప్రతినిధులతో ఆమె ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అధ్యయనం అనంతరం ఆ అంశంపై ఒక వైఖరి తీసుకుంటామని ఆమె తెలిపారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలతో ఒకరి అవినీతిని మరొకరు బయటపెట్టుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ భుజంపై తుపాకీ పెట్టి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గురి పెట్టారన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాడుతామని తెలిపారు. మావోయిస్టులది, తమది ఒకటే ఎజెండా అనీ, వారు తమతో కలిసి వస్తారని ఆమె తెలిపారు. కల్వకుర్తి నియోజక వర్గంలో కుర్మిద్దలో పేద గిరిజనుల భూములు టీజీఐసీసీ లాక్కోవడానికి వ్యతిరేకంగా త్వరలో పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ ఆవిర్భావం రోజు ఎజెండా చెప్పేందుకే ప్రాధాన్యమిస్తామన్నారు.

కొండగట్టు పనుల్లో ఇంత నిర్లక్ష్యమా?

కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడిన ఘటనపై కవిత విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. హనుమాన్ జయంతి వేడుకల కోసం నాసిరకంగా పందిళ్లు వేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఆమె విమర్శించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించటంతో పాటు ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అత్యంత అవినీతి సీఎం హిమంత బిస్వా శర్మ: రాహుల్ గాంధీ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హిమంత బిస్వా శర్మ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం పేర్కొన్నారు. బకాజన్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి రతన్ ఎంగ్తికి మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, హిమంత శర్మలు 'ల్యాండ్ ఎటిఎం' ఏర్పాటు చేశారని, పేదలనుండి భూమిని దోచుకుని కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 98,400 బిగాల భూమిని ముగ్గురు కార్పోరేట్లకు దోచిపెట్టారని అన్నారు. భారత్‌లోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అని, ఆయన కుటుంబం కూడా అవినీతిలో నెం.1 అని అన్నారు. వారి అవినీతికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అవినీతి ఆరోపణల కారణంగానే హిమంత ప్రధాని మోడీ నియంత్రణలో ఉన్నారని, సిండికేట్ల ద్వారా ఆయన అస్సాంలో పాలన చేస్తున్నారని అన్నారు. ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా కాంగ్రెస్ పార్టీ ఆయన మృతికి న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(ఎ)ని పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్బీ ఆంగ్లాంగ్, ఆరవ షెడ్యూల్ పరిధిలోని అన్ని ప్రాంతాల పాలన గువహటి లేదా ఢిల్లీ నుండి కాకుండా స్థానిక ప్రజల చేతుల్లోనే ఉంటుందని అన్నారు.

## యుడిఎఫ్ మేనిఫెస్టో విడుదల



తిరువనంతపురం : అమృత్ తెలంగాణ: కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) ఎన్నికల మేనిఫెస్టోని గురువారం విడుదల చేసింది. ప్రతిక్షనాయకుడు, కాంగ్రెస్ నాయకుడు విడి సతీశన్, ఇతర యుడిఎఫ్ నాయకులు కలిసి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. యుడిఎఫ్ ప్రధానంగా ఐదు హామీలనిచ్చింది. మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థినులకు వెయ్యి రూపాయలు, మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ పేరు మీద 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పథకం, సంక్షేమ పింఛను మూడు వేలకు పెంపు,యువ పారిశ్రామికవేత్తలకు వడ్డీ లేని రుణాలు వంటివి హామీలనిచ్చింది.

# గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



వెంగువాపేట్ గ్రామ సభలో కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, పంచాయతీ కార్యదర్శి పీషన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బస్టాండ్ సమీపంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, పాపన్న గౌడ్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.






నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ పాపన్న గౌడ్ 18వ శతాబ్దంలోనే నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా సామాజిక విప్లవకారుడని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడిగా గుర్తు చేశారు. పాపన్న గౌడ్ కేవలంఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని,అన్నివర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలఅభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారి కంగా నిర్వహిస్తూ యువతకు ఆయన చరిత్రను పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్బండారిఅనూష,బీసీఅభివృద్ధిఅధికారి దరావత్ సోనియా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి, అవసరమైన సహాయం కోసం ఎప్పుడైనా నన్ను సంప్రదించవచ్చు, ప్రజల సేవే నా ధ్యేయం - ఆడే గజేందర్**



సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీస్తున్న ఆడే గజేందర్

బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన రూ.10 లక్షల 5 వేల విలువైన చెక్కులు 19 మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన ఆడే గజేందర్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.10 లక్షల 5 వేల విలువైన చెక్కులను 19 మంది లబ్దిదారులకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, పేద ప్రజలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం వారికి పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల వినియోగించుకోవాలని సూచించారు ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బైంసా హనుమాన్ జయంతి వేడుకల్లో రాజకీయ ప్రముఖులు బైంసా హనుమాన్ జయంతి వేడుకల్లో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి ఎమ్మెల్యే రామారావు పటేల్, బైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్, పాల్గొన్నారు



హనుమాన్ జయంతి సందర్భంగా టెంపుల్లో పూజలు నిర్వహిస్తున్న నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య,



నిర్మల్ హనుమాన్ జయంతి వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి,




హనుమాన్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలో అన్ని గ్రామాల్లో అంజనాదేవి, కేసరి దంపతుల కుమారుడైన హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తిరుమలగిరిలోని అంజనాద్రి లో జన్మించిన ఆంజనేయ స్వామిని స్మరించడం. శ్రీరాము డికి అండగా నిలిచి అసాధ్యాన్ని సాధ్యం చేసిన వాయు పుత్రుడు, కలియుగంలో కూడా భక్తులను కాపాడుతాడని అంజన్న ఆశీస్సుల కోసం భక్త లోకం తన్మయత్వంతో వేడుకుంటుంది. అలయలలో తెల్లవారుజామున నుండి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**ఎస్సీ ఎస్టీ లకు అదనంగా లక్ష ఇవ్వాలని ముఖ్యమంత్రికి లేఖ.**



T. Jeevan Reddy
Ex. Minister

H.No. 7-5-258, Ashok Nagar,
JAGTIAL - 505 327,
Dist. Jagtial (T.G.)
Cell : 94400 71330

తేది: 02.04.2026

1) Sri.Mallu Bhatti Vikramarka Garu
Hon'ble Dy.Chief Minister, Telangana State
2) Sri.Ponguleti Srinivas Reddy Garu
Hon'ble Minister for Revenue & Housing
Government of Telangana State, Hyderabad
3) Sri.Adluri Laxman Kumar Garu
Hon'ble Minister for S.C.&S.T Welfare
Government of Telangana State, Hyderabad
4) Sri.Gouatham Garu
Principal Secretary, Housing
Government of Telangana State, Hyderabad





జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 02: రాష్ట్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమానికి సంబంధించి, సమాజంలో దళితులు ఎస్సీ ఎస్టీ లలో ఉన్నటువంటి పేదరికాన్ని గమనంలోకి తీసుకొని, ప్రస్తుతము ప్రభుత్వం అమలు చేయతలపెట్టిన ఐదు లక్షల అంచనాకు అదనంగా కాంగ్రెస్ పార్టీ 2023 శాసనసభ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడినవిధంగా, ప్రత్యేకించి, ప్రతి ఎస్సీ ఎస్టీలకు లబ్ధిదారుడికి, అదనంగా ఒక లక్ష కల్పించబడేవిధంగా కార్యక్రమం అమలు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని చెప్పకతప్పదు.వాస్తవంగా, ప్రస్తుతము ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అమలులో వాస్తవంగా, దళితులు ఎస్సీ ఎస్టీలకు గృహ వసతిలేకుండ, తాత్కాలిక గృహ వసతి గుడిసె లేదా రేకుల షెడ్డు లేక ఉమ్మడిగా నివాసితంగా ఉండేవారు అధికంగా ఉన్నప్పటికీ, వారిలో ఉన్నటువంటి, ఆర్థికలేమి, పేదరికంతో, ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం మంజూరికి ముందుకు రాలేకపోవటం జరుగుతుందని చెప్పకతప్పదు.

ఈ పరిస్థితులలో, దళిత సమాజం ఎస్సీ ఎస్టీలకు,గృహ వసతి సౌకర్యంలేని కుటుంబాల వారందరికి, ప్రాధాన్యతతో ప్రాతిపదికన సంపూర్ణంగా, ఎవరు ముందుకు వచ్చినా వారందరికి, ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం మంజూరీ ఇవ్వడంతోపాటు, ప్రస్తుతము అమలులో ఉన్నటువంటి ఐదు లక్షలలు ప్రత్యేకించి, దళితులు (ఎస్సీ ఎస్టీలకు) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా ఒక లక్ష అదనంగా మంజురి ఆర్థిక సహాయం అందింప చేసేవిధంగా తగు చర్యలు తీసుకొనగలరు అని ముఖ్యమంత్రికి లేఖ రాసిన జీవన్ రెడ్డి.

# వార్డు సభలో సంక్షేమ పథకాలపై అవగాహన



రాయికల్:అమృత్ తెలంగాణ: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా గురువారం పట్టణంలోని 4వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా కమీషనర్ కె.నాగరాజు,తహశీల్దార్ నాగార్జున,ఎంఈఓ రాఘవులు,ఎస్.ఐ సుధీర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజా సమస్యలు,అభివృద్ధి అంశాలపై చర్చించారు.వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక,సమస్యల పరిష్కారంపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,వార్డు అధికారి బి.రాకేష్ రావు, ఆర్పీ రిజ్వాన, ఏఎన్ఎం విజయలక్ష్మిఅంగన్వాడీ టీచర్లు సుమలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ వివాహానికి అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వారి చేయూత.



మెట్పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 02: పట్టణంలోని రేగుంట ఏరియాలో నివాసం ఉంటున్న బక్కురి విష్ణుప్రియ గారికి వివాహం నిర్చయం అవగా తండ్రిని కోల్పోయి పేదరికంతో బాధపడుతున్న విష్ణుప్రియ గురించి ఆ ఏరియా ప్రజలు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా 120 మందికి బోజనాలను సరిపడా బియ్యం, కూరగాయలు, నూనె, మరియు ఇతర వస్తువులతో పాటు పెళ్లి కూతురుకు పట్టు చీరని అందించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్. జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్. పురాణం రాజేందర్. తారి రాజశేఖర్.కోలా గంగరెడ్డి, పుదరి నాగరాజ్, బాల్క రాకేశ్, అశోక్ గుడికందుల, పుదారి చిన్న నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు

# జిల్లా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశానికి హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ప్రజాపాలన – ప్రగతి నివేదికలో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని రైతువేదిక లో నిర్వహించిన గ్రామసభ కు ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముందుగా కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపిడిఓ రామ్ ప్రసాద్, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామ సభలో చదివి వినిపించాగా, పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను వెల్లడించారు.


ఈ సందర్భంగా గ్రామసభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉట్నూరు గ్రామ పంచాయతీలో మొదటి విడతగా సుమారు 66 ఇళ్లకు గాను 90 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16,000 ఇళ్లకు గాను సుమారు 220 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఐదేళ్లలో ఇళ్లు అందుతాయన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని, అలాగే ఉట్నూరు ఐటిఐలో టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభమైందని తెలిపారు. దీని ద్వారా 200 మంది యువతకు రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి ఆధునిక అంశాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు మాట్లాడుతూ,గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా గెజిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా నాలుగు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగంపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశిస్తూ, అధికారుల సమన్వయంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం ఉట్నూర్ రైతువేదిక సమీపంలోని వెదురు తయారీదారుల ఇళ్లను సందర్శించి, వారి జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువ సమస్య తెలియజేయగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి మనోహర్, ఎంపీడీవో రామ్ ప్రసాద్, రైతులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు.

# నీటిని విడుదల చేసి పంటలు కాపాడండి





వెట్టుపల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 02: మండలంలోని కోనరావుపేట గ్రామానికి సాగు నీటిని అందించి పంటలను కాపాడాలని ఆ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖీఖీజ కెనాల్ ద్వారా పెద్ద వాగులోకి విడుదల చేసి మాన్సూర్ కెనాల్ నుంచి సాగు నీటిని గ్రామానికి విడుదల చేయాలని కోరుతూ వఅష హైదరాబాద్ గారికి రైతులు వినతి పత్రం అందించి సమస్యను విన్నవించారు. మెట్టుపల్లి వాఅశ్రా ఈఈ సురేష్ కు సమస్యను విన్నవించి బాధను చెప్పుకున్న పట్టించుకోకుండా నీటిని విడుదల చేయడం లేదంటూ దీంతో చేతికి వచ్చే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే మండలం లోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన ఒక రైతు కు ఎలాంటి అనుమతి లేకుండా నీటిని అందిస్తూ వారికీ సహకరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని గ్రామాల రైతులకు కావలసింది సాగునీరేనని దీనిని దృష్టిలో ఉంచుకొని కోనరావుపేట కొండ్రికర్ల గ్రామాలకు సాగునీటిని అందించి పంటలను కాపాడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మారు గంగారెడ్డి, అనిరెడ్డి ఆనంద రెడ్డి,మారు సాయిరెడ్డి, నల్ల రాజేష్, పెంట ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ నిర్మల్ కమిటీ ఆధ్వర్యంలో గత 10 రోజుల నుండి చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు పూర్తి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1.06 కోట్ల తో కౌట్ల బి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి .





సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

అమృత్ తెలంగాణ సారంగాపూర్ న్యూస్ సారంగాపూర్ మండలం కౌట్ల (బి) గ్రామంలో రూ. 1కోటి 6లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో రూ.30 లక్షలతో S. H. G. (VO) మూడు భవనాల నిర్మాణాని,రూ. 30 లక్షలతో S.H. G(VO) మూడు వర్కింగ్ షెడ్ల నిర్మాణానికి,రూ. 24 లక్షలతో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి,రూ. 2 లక్షలతో ZPHS స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి, రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు భూమా రెడ్డి, సత్యపాల్ రెడ్డి, రాజు రెడ్డి, దయాకర్ రెడ్డి, తో పాటు మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామపంచాయతీల్లో ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

హాజరైన మండల అధికారులు.

ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను

ప్రజలు వినియోగించుకోవాలి చాక్పల్లి గ్రామ సభలో సర్పంచ్ మ్యాదరి సుధాకర్.........

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 2 అమృత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని చాక్ పల్లి గ్రామ సర్పంచ్ మ్యాదరి సుధాకర్ పేర్కొన్నారు వివిధ శాఖల అధికారులు హాజరై లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను వివరించారు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సభకు హాజరైన గ్రామస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కార నిమిత్తం సూచించాలని పేర్కొన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం మాట్లాడుతూ అంగన్వాడి సమస్య చాక్ పల్లి గ్రామ ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్నారని ఒకటే చోట రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉండడంతో నేషనల్ హైవే కు చాక్ పల్లి గ్రామం ఇరువైపులా ఉండడంతో రోడ్డు దాటి చిన్నపిల్లలకు ప్రాథమిక విద్య పౌష్టికాహారం అందించడం కోసం తల్లిదండ్రులకు నానా అవస్థలు ఎదురవుతున్నాయని ఈ సమస్యను గత రెండు సంవత్సరాల నుండి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నా ఇదివరకు పరిష్కారం చూపలేదని తెలిపారు నర్సాపూర్ జి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి విశారద గత రెండు నెలల ముందు అంగన్వాడి సమస్య విద్యుత్ సమస్యపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ముందస్తు సమాచారం అందించినా హాజరు

కాలేదని ఈ గ్రామసభలో కూడా హాజరు కాలేకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో ప్రజా వాణి లో సైతం ఫిర్యాదు చేసిన మహిళా సంక్షేమ శాఖ వారు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పై అధికారులకు నివేదిక సమర్పించి సమస్యను పరిష్కరించడం కోసం ముగ్గ చూపడం లేదని తెలిపారు

# గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## అధికారుల లోపంతో నాయకులు బద్నాం అయితే సహించను

## అధికారులు తప్పులు చేసి వెళ్ళిపోతే ఆ మచ్చ స్థానిక నాయకులపై పడుతుంది



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



సమావేశం హాజరైన గ్రామ ప్రజలు

అమృత తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా నెరడిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతీ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అధికారుల లోపాల పట్ల గ్రామంలో ఎమ్మెల్యే ఉన్న సమస్య పరిష్కారం రాలేదని బద్నాం అయితే సహించబోమని మండిపడ్డారు. అధికారులు తప్పులు సీబీసీ బదిలీపై వెళ్ళిపోతారు కానీ గ్రామాల్లో శాశ్వతంగా ఉండే నాయకులుపై ఆ మచ్చ పడుతుందన్నారు. గ్రామంలో ప్రతీ అర్హులకు పథకాలు అందజేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, వార్డు మెంబర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ మరియు బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందుగల వారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి సర్వాయి పాపన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్,



నివాళులర్పిస్తున్న దృశ్యం

బీసీ గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవుళ్ళకు సైతం సహాయం చేసిన వాడు హనుమంతుడు

## కోసాయి హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు

## కబడ్డీ ఆడి అందరిని ఉత్సాహపరచిన ఎమ్మెల్యే




హనుమాన్ జయంతి సందర్భంగా నెరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ హనుమాన్ జయంతి సందర్భంగా తలమడుగు మండలంలోని కోసాయి గ్రామంలో గల ప్రసిద్ధి గాంచిన హనుమాన్ ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ప్రతిఏటా నిర్వహించే కబడ్డీ పోటీల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని కబడ్డీ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. రావణుడు సీత ను ఎత్తుకొని వెళ్ళినప్పుడు రాముని కోసం లంకను అగ్గి పెట్టిన హనుమంతుని కథను ఎమ్మెల్యే గుర్తుచేశారు.

హనుమంతుని ధైర్యం మనతో ఉంటే ఏదైనా సాధ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి హనుమంతుని దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి




బోరంచు శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ హనుమాన్ జయంతి సందర్భంగా మవల లోని హనుమాన్ ఆలయం లో, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని దస్నాపూర్, ఎంప్లాయిస్ కాలనీ, గందేవర్ తోట, శాంతి నగర్ కాలనీల్లో హనుమాన్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఆలయ పూజరులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారివెంట కాలనీ వాసులతో పాటు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీమ్ ఖాన్ తదితరులు ఉన్నారు

# నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ఏప్రిల్ 2, 2026: తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో మండల, జిల్లా స్థాయిలో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి అవకాశాల సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, కార్యాలయాల నోటీసు బోర్డులలో ప్రదర్శించాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లు అర్హులైన విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు సమాచారం అందించాలని తెలిపారు. పలు దేశాలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జర్మనీ దేశంలో నర్సింగ్, ఎలక్ట్రికల్/పవర్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు, ఖతర్- దోహా దేశంలో నర్సింగ్ ఉద్యోగాలు, గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ, హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్బెండర్లు, వంట మనుషులు, హోటల్ రిసెప్షనిస్ట్, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్ బాయ్స్, ఫిషర్ మెన్ ఇతర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగాల సంబంధిత విద్యార్హతలతో పాటు అభ్యర్థుల వయసు 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం కలిగి ఉండాలని, 2, 3 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా/సి వి ను yî+³Hû tomcomglobal@gmail.com, tomcom.resume@gmail. com లకు మెయిల్ చేయవచ్చని, ఇతర వివరాలకు 9440048590, 9440049937, 9440051452, 8919047600 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు..



ఊరుకొండ: :అమృత్ తెలంగాణ: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఆయా గ్రామాల సర్పంచులు, మండల అధికారులు తెలిపారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమాన్ని ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, గ్రామ అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల గురించి గ్రామ ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామసభ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, యువకులు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కుస్లిలిలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



### కుస్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ విడిసి ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీని నిర్వహించారు. హనుమాన్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి, మంగళవాయిద్యాల మధ్య గ్రామ పురవీధుల్లో శోభాయమానంగా ఊరేగించారు. భక్తులు 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' అంటూ చేసిన నామస్మరణతో కుస్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ ఊరేగింపులో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ కమిటీ సభ్యులు ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 2, 2026: వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలో అమృత్ 2.0 పనుల పురోగతిని ఆకస్మికంగా సందర్శించి పట్టణంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న త్రాగునీటి సరఫరా, పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం అయినందున ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ డి.ఈ.ఈ. ను ఆదేశించారు. పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించడమే అమృత్ 2.0 లక్ష్యమని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సమయపాలనతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచడి శ్రీహరి రావు,



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 2 అమృత తెలంగాణ నర్సాపూర్ మండల కేంద్రంలో లో నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీహరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రగతి పథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం" అని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం / దాడి కేసులో నిందితుడిని 24 గంటల్లో అరెస్ట్ చేసిన మావాల పోలీసులు

## నిందితుడు అరెస్టు, రిమాండ్.
## దొంగిలించిన ఆస్తి తిరిగి స్వాధీనం
## మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్
## నిందితుడు:
## సొంకాంబ్లే బయ్యసాహెబ్, తండ్రి నాగోరావు, వయస్సు 28 సంవత్సరాలు, నివాసం నీలానగర్, ఆదిలాబాద్ (వృత్తి: ఆటో డ్రైవర్).

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మార్చి 31, 2026 సాయంత్రం శాంతినగర్ కాలనీ కి చెందిన బాధితుడు కుర్సెంగా మాణిక్రావు (37)ను నిందితుడు తక్కువ ధరకు ప్లాట్ చూపిస్తానని మోసం చేసి దుబ్బగూడ బైపాస్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ మద్యం తాగింపజేసి డబ్బులు, మొబైల్, బైక్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ప్రతిఘటించగా రాయితో తలపై దాడి చేసి గాయపరిచి స్పృహ తప్పించగా వాటన్నింటినీ దోచుకుని పరారయ్యాడు.

లఏప్రిల్ 1, 2026న బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, మావాల ఎసూ రాహుల్ కాంత్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఎస్సై కె. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఏప్రిల్ 2, 2026న దాస్నాపూర్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నంబర్ ప్లేట్ లేని టీవీఎస్ స్పోర్ట్ మోటార్ సైకిల్పై అనుమానాస్పదంగా వెళ్తున్న వ్యక్తిని ఆపి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు..

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆస్తి:

టీవీఎస్ స్పోర్ట్ మోటార్ సైకిల్ (AP 01 AE 6051) విలువ సుమారు ?50,000/–.

నిందితుడు గతంలో Cr.No.110/2025లో NDPS చట్టం కింద కూడా నిందితుడిగా ఉన్నాడు.

ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 309(4), 303(2), 305(ఎ), 118(1) కింద కేసు నమోదు చేయబడింది.

నిందితుడికి రిమ్స్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి గౌరవ న్యాయస్థానం JFCM, ఆదిలాబాద్ ముందు హాజరు పరచి రిమాండ్కు తరలించారు.

మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్ మాట్లాడుతూ,

అజ్ఞాత వ్యక్తులు ఇచ్చే అనుమానాస్పద ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలని,




నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రత కోసం మావాల పోలీసులు ఎల్లప్పుడూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



వర్ధన్నపేట:అమృత్ తెలంగాణ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికత పనిచేస్తుందని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై గ్రామసభ నిర్వహించారు. మంత్రితోపాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిలు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల కార్యాచరణలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం తీసుకుందన్నారు గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలు అధికారులకు తెలిపి పరిష్కరించుకోవచ్చు అన్నారు.

మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు . రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామన్నారు ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమాలు ప్రజల వద్ద జరగాలని అధికారులను ప్రజా ప్రతినిధులను గ్రామస్థాయికి పంపించారన్నారు. గ్రామ సమస్యలు పరిష్కారంతోపాటు ప్రజల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సమస్యలు తెలుసుకుని ప్రణాళికతో అభివృద్ధి పథంలోకి నడిచేందుకు ఈ గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక. వసతులు. ఏర్పాటు చేసుకోవచ్చన్నారు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు రెండు సంవత్సరాలు కాలంలోనే ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రతిపక్షాలకు ఇవి కనబడకుండా విమర్శలు అభివృద్ధిని అడ్డుకోవడమే వారు పనిగా పెట్టుకుని పక్కదారి పట్టిస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారు

గ్రామాలలో పట్టణంలో జరుగు కార్యక్రమాలకు ప్రజలు హాజరై వారి సమస్యలు తెలిపి అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్నీ ప్రోత్సహించాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఎంపీడీవో వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట వెంకటరమణ, గ్రామ సర్పంచి కౌడగాని సునీత రాజేష్ ఖన్నా,ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చిన్న ఘటనలకు మతరంగు పూస్తే కఠిన చర్యలు

## సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
## నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ తాగిన మైకం లో వ్యక్తుల మధ్య జరిగే చిన్నపాటి గొడవలు, చిల్లర తగాదాలు, సాధారణ రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కావాలని కొంత మంది ఆకతాయిలు మత రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి చర్యలు ప్రజల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలు, విద్వేషాలను సృష్టించ డానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేయడం, సంఘటనలను వక్రీకరించి మతపరమైన కోణంలో చూపించడం వంటి చర్యలను కఠినంగా పరిగణిస్తామని నిర్మల్ జిల్లా పోలీస్ హెచ్చరిస్తోంది. ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తుంది.. ఈ సందర్భంగా నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిజానిజాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ది



వనపర్తి: అమృత్ తెలంగాణ: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చి,అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈరోజు సీఎం రేవంత్ నిర్ణయం మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలోని 268 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు. తన స్వగ్రామమైన జయన్న తిరుమలాపూర్ లో 98 మంది రైతులకు గాను మొత్తం రూ. 85.63 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 364 మంది రైతులకు గాను 846 ఎకరాలకు రూ. 50.82 లక్షలను పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించడం జరిగిందన్నారు. గ్రామంలో మొత్తం 436 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 36 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు.

గ్రామంలో 214 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కృషి వల్ల ప్రస్తుతం చెరువులు కుంటలు నిండుగా నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీఛార్జి అయినట్లు తెలిపారు. వీరికే కాకుండా రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు గ్రామసభలో తమకు కావాల్సిన సంక్షేమ పథకాలకు హెల్ప్ డెస్క్ వద్ద అర్జీలు పెట్టుకోవచ్చు అని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే జయన తిరుమలాపూర్ గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, నిర్మాణం చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పాఠశాలలు పదో తరగతి వరకు అప్డేట్ చేసి ఉన్నత పాఠశాల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని చదివించడం ద్వారానే మంచి, అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులను లేకుండా చేసేందుకు మహిళలు అందరూ నడుం బిగించాలని సూచించారు. తిరుమలాపురం గ్రామానికి జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు లభించే విధంగా నూతన పాలకవర్గం పరిచేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజల వద్దకే పాలన మాదిరిగా వార్డు, గ్రామ సభలను నిర్వహిస్తుంది. ఇటీవల ప్రారంభమైన 99 రోజుల ప్రజాపాలన ప్రత్యేక ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని 49 వార్డుల్లో వార్డు సభలను నిర్వహించారు. ఈ క్రమంలోనే వార్డు నంబర్ 45లో చేపట్టిన వార్డు సభకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్రాజేశ్వర్తో పాటు మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ అనూష సతీష్ వార్డులో చేపట్టి పనులతో పాటు పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యలతో పాటు పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ శేషరావు, మెప్మా పీడీ సీవీఎన్ రాజు, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా డీఎంసీ శ్రీనివాస్, టీఎంసీ భాగ్యలక్ష్మీ, వార్డు ఆఫీసర్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ... ప్రభుత్వం

అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ వాటి ఫలాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని 49 వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కరామే లక్ష్యంగా ప్రతి వార్డులో వార్డు సభలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు తోడుగా త్వరలో జూనియర్ కళాశాలల్లో సైతం మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో 430 కళాశాలల్లో 2 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. అదే విధంగా పేద కుటుంబానికి చెందిన యజమాని ఆకాల మరణం పొందితే ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఐదు లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తామన్నారు.

# నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం : ఇండియాపై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి ప్రశంసలు

## లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభ- హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ - ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు

లఖ్‌నవూ, అమృత్ తెలంగాణ: భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి ప్రశంసలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారు'

దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారని అబ్దుల్ మజీద్ హకీం వ్యాఖ్యానించారు. అయతుల్లా ఖమేనీ సంతాప సభకు భారత ప్రజలు స్వేచ్ఛతో వచ్చారని తెలిపారు. ఈ ప్రజలను ఎవరూ బలవంతం చేయలేదన్నారు. ఇది నమ్మకానికి, మానవత్వానికి, నైతికతకు భారత్ నిలయమని తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.

ఖమేనీ సంతాప సభలో పాల్గొన్న అబ్దుల్ మజీద్

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడులే పశ్చిమాసియా సంఘర్షణకు దారితీశాయి. అయితే అయతొల్లా అలీ ఖమేనీ మృతికి వ్యతిరేకంగా భారత్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజాగా యూపీలోని లఖ్‌నవూలో అయతొల్లా ఖమేనీ సంతాప సభను ఏర్పాటు చేయగా, అందులో ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు కురిపించారు.

అమెరికా–ఇజ్రాయెల్ కలిసి అకారణంగా ఇరాన్‌పై దాడులు : మొజ్తబా ఖమేనీ

మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని కోరారు. తమ దేశంపై అమెరికా– ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఆ రెండు దేశాలు ఇరాన్‌పై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులపై మండిపడ్డారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మొజ్తబా ఖమేనీ సందేశం ఇచ్చారు. దీన్ని ఇరాన్ ప్రభుత్వ రంగ మీడియాలో ప్రసారం చేశారు.

'ఆ దాడులతో ఇరాన్‌లో పర్యావరణం కూడా దెబ్బతింది'

యూఎస్– ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా దెబ్బతిందని మొజ్తబా ఖమేనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం



ఉందని అభిప్రాయపడ్డారు.

ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

అంతకుముందు జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌తో యుద్ధం గురించి అమెరికా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న రెండు, మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ప్రకటించారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని చెప్పారు. ఆ దేశ నేవీ, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకుపోయాయని వెల్లడించారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే ఆ దేశాన్ని రాతియుగానికి తీసుకెళ్తామని వార్నింగ్ ఇచ్చారు.

ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తి చేసే దిశగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందని, వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు తాము దాడి చేయలేదని తెలిపారు. కానీ, అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామన్నారు. అమెరికా భద్రత కోసమే ఈ ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ప్రారంభించామని, యూఎస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని విమర్శించారు.

# పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి.. సీఎం చంద్రబాబు ట్వీట్..

అమరావతి, అమృత్ తెలంగాణ: పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణంలో మరో కీలక ఘట్టం పూర్తయ్యిందని అన్నారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని తక్కువ సమయంలోనే పూర్తి చేయడాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ, ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

సీఎం చంద్రబాబు ట్వీట్ ఇదే..

'ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయ్యింది. ప్రాజెక్టు నిర్మాణంలో



అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు.

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డి–వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించాం. డయాఫ్రం వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు వేగవంతం అవుతాయి. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తి చేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితమిస్తాం' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# నియోజకవర్గాల పెంపు వేళ బిగ్ ట్విస్ట్, ఎవరికి అనుకూలం..!!



అమరావతి,అమృత్ తెలంగాణ: నియోజకవర్గాల పునర్విభజన పైన కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలలోనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ఆమోదించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈనెల 15,16,17 పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు ముహూర్తం ఖరారు చేసింది.నియోజకవర్గాల పునర్విభజన ..కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు పై చర్చ.. ఆమోదించే అవకాశం వేళ కొత్త అంశం తెర మీదకు వచ్చింది. దీంతో.. అసలు ఈ నిర్ణయం ఎవరికి కలిసి వస్తుందనే చర్చ మొదలైంది.

నియోజకవర్గాల పెంపు రాజకీయంగా హీట్ పెంచుతోంది. లోక్ సభతో సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు 50 శాతానికి పెరగను న్నాయి. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా, మహిళా రిజర్వేషన్లు అమలు చేయనుంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా కేంద్రం తాజా ప్రతిపాదనల మేరకు ప్రస్తుతం ఉన్న 175 స్థానాలు 263కి చేరనున్నాయి. అదే విధంగా ప్రస్తుతం ఉన్న 25 లోక్ సభ స్థానాలు 38కి చేరనున్నాయి. అయితే.. ఈ ప్రాతిపాదికన జిల్లాల వారీగా పెరిగే సీట్ల పైన ఒక అంచనా సిద్దం చేసారు. గ్రేటర్ రాయలసీమలో ఉన్న ఆరు జిల్లాల్లో అనంతపురంలో ప్రస్తుతం ఉన్న 14 స్థానాలు ఇక 21కి చేరనున్నాయి. అదే విధంగా కర్నూలు జిల్లాలో 14 నుంచి 21కి, కడపలో 10 నుంచి 15కు, చిత్తూరు లో 14 నుంచి 21, నెల్లూరులో పది నుంచి 15కు, ఇక.. ప్రకాశంలో 12 స్థానాలు 18కి పెరగనున్నాయి. దీంతో.. మొత్తం ఈ రీజియన్ లో ప్రస్తుతం ఉన్న 74 సీట్లు 37 పెరగటం ద్వారా 111కి చేరనున్నాయి. 2019 ఎన్నికల్లో ఈ రీజియన్ లో వైసీపీ ఏకపక్షంగా సీట్లు గెలవగా .. 2024 లో సీన్ రివర్స్ అయి కూటమి మెజార్టీ సీట్లు దక్కించుకుంది.

జిల్లాల వారీగా పెరిగే సీట్లు.. రాజకీయ అంచనాలు

ఇక, గుంటూరు జిల్లాలో ప్రస్తుతం ఉన్న సీట్లు 17 నుంచి 25కి చేరనున్నాయి. కృష్ణా లో పునర్వి భజన తరువాత సీట్లు 24కు పెరగనున్నాయి. దీంతో. ఈ రెండు జిల్లాల్లో 49 స్థానాలు కాను న్నాయి. ఇక్కడ ప్రస్తుతం కూటమి ఆధిపత్యం కొనసాగుతోంది. వైసీపీకి పునర్విభజన తరువాత ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయనేది కీలకంగా మారనుంది. ఇక, రాష్ట్రంలో అధికారం డిసైడ్ చేసే ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న 34 స్థానాల 50కి చేరనున్నాయి. తూర్పు గోదావరి లో ప్రస్తుతం 19 ఉండగా 28కి పెరగనున్నాయి. అదే విధంగా పశ్చిమ గోదావరిలో 15 స్థానాలు 22కి చేరుతాయి. ఇక్కడ పవన్ తో సహా కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. ఈ జిల్లాల్లో సామాజిక సమీకరణాలు.. నియోజకవర్గాల పెంపు అధికారం డిసైడ్ చేయటంలో కీలకంగా మారనున్నాయి. ఇక, ఉత్తరాంధ్రలో విశాఖలో 15 నుంచి 23, విజయనగరం లో ప్రస్తుతం ఉన్న 9 స్థానాలు 15కు, శ్రీకాకుళంలోనూ 15 కు సీట్లు పెరగటం ద్వారా మొత్తంగా 34 స్థానాలు 53 కి చేరనున్నాయి. దీంతో.. అధికారంలోకి రావటానికి మేజిక్ ఫిగర్ 132 కానుంది. ప్రతిపక్ష హెదా దక్కాలంటే 26 స్థానాలు రావాల్సి ఉంటుంది. మంత్రివర్గ సభ్యుల సంఖ్య 39 వరకు అవకాశం ఉండనుంది. దీంతో.. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా కూటమి వర్సస్ వైసీపీ మధ్య ఎవరికి ఏ మేర కలిసి వస్తుందనే అంచనాలు మొదలయ్యాయి.

# పెండింగ్ బిల్లులపై సీఎం చంద్రబాబు సమీక్ష..

అమరావతి, అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఏపీ ఆర్థిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దానిపై కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపుతున్నామని అధికారులు వివరించారు.

చెల్లింపుల వివరాలు ఇలా..

ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితోపాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవ్‌ల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని చంద్రబాబుకు అధికారులు చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.



బిల్లులు అడిగితే వేధింపులా..?

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా వైసీపీ ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. మరోవైపు వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటీరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా సీఎం చంద్రబాబు ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిలు చెల్లించామని అధికారులు తెలిపారు. బిల్లుల చెల్లింపు ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్దపీట వేయాలని అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# తమిళనాడులో వార్ వన్ సైడే..! తాజా సర్వేలో తేల్చేసిన ఓటర్లు..!

చెన్నై, అమృత్ తెలంగాణ: తమిళనాడు లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. ఎందుకంటే గత కొన్ని ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని ఇండియాకూటమి సాధించిన విజయాలు, ఇప్పుడు దాని హవాకు చెక్ పెట్టేందుకు అన్నాడీఎంకే–బీజేపీ కూటమి చేస్తున్న ప్రయత్నాలు, మధ్యలో కొత్తగా ఆవిర్భవించిన విజయ్ పార్టీ టీవీకే ప్రభావం వంటి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు ఓటర్ల నాడిని తెలుసుకునేందుకు పలు సర్వే సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

ఇదే క్రమంలో ప్రముఖ సర్వే సంస్థ పోల్ ట్రాకర్ తమిళనాడులో ఓటర్ల మొగ్గు ఎటో తెలుసుకునేందుకు సర్వే నిర్వహించింది. వీటి ఫలితాలను ఇవాళ షేర్ చేసింది. ఇందులో ఈసారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ఏకపక్షంగా జరగబోతున్నట్లు తేల్చేసింది. అధికార డీఎంకే కూటమి మరోసారి ప్రభంజనం సృష్టించడం ఖాయమని పోల్ ట్రాకర్ అంచనా వేసింది. డీఎంకే కూటమితో పోలిస్తే విపక్ష అన్నాడీఎంకే–బీజేపీ కూటమి ఎక్కడో వెనుకబడిందని సర్వేలో తేలిపోయింది. అలాగే విజయ్ కొత్త పార్టీ టీవీకే ప్రభావం ఏమాత్ర లేదని కూడా పోల్ ట్రాకర్ సర్వేలో తేలింది.

పోల్ ట్రాకర్ సర్వే అంచనాల ప్రకారం తమిళనాడు అసెంబ్లీలోని 234 సీట్లలో ఈసారి డీఎంకే కూటమికి 172–178 సీట్లు రాబోతున్నట్లు తేలింది. అలాగే అన్నాడీఎంకే కూటమికి కేవలం 46–52 సీట్లు మాత్రమే దక్కుతాయని అంచనా వేసింది. అలాగే విజయ్ పార్టీ టీవీకే దారుణంగా 6–12 సీట్లకే పరిమితం అవుతుందని పోల్ ట్రాకర్ తేల్చింది. ఎన్టీకేకి 0–2 సీట్లు లభించే అవకాశం ఉందని పేర్కొంది. ఓటింగ్ శాతాలు చూస్తే డీఎంకే కూటమికి 42.7 శాతం ఓటర్లు మద్దతిస్తున్నట్లు తెలిపింది. అలాగే అన్నాడీఎంకే కూటమికి 30.3 శాతం ఓటర్లు, టీవీకేకు 19.2 శాతం ఓటర్లు, ఎన్టీకేకు 5.1 శాతం ఓటర్లు, ఇతరులకు 2.8 శాతం ఓటర్లు మద్దతిస్తున్నట్లు పోల్ ట్రాకర్ సర్వేలో తేలింది.

తమిళనాడు ఓటర్లలో ఓ వర్గం బీజేపీకి, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ఉ



న్నారని సర్వేలో చెప్పారు. అలాగే రాందాస్, శశికళ వంటి నేతల వల్ల విపక్ష అన్నాడీఎంకే కూటమి ఓట్లకు గండిపడుతున్నట్లు కూడా తేలింది. అలాగే పళనిస్వామి, విజయ్ తో పోలిస్తే సీఎం ఎంకే స్టాలిన్ ను సమర్ధుడైన నాయకుడిగా ఓటర్లు గుర్తిస్తున్నట్లు తేలింది. కొత్త పార్టీ టీవీకే ..డీఎంకే, అన్నాడీఎంకే కూటుముల ఓట్లకు పలు చోట్ల గండి కొడుతున్నా స్టాలిన్ మహిళా పథకాల వల్ల ఆ వర్గం ఓట్లు అధికార పార్టీతోనే ఉన్నట్లు తేలింది. గతంలో ఎన్టీకే వైపు మొగ్గిన పలువురు ఓటర్లు ఇప్పుడు టీవీకేవైపు మొగ్గుతున్నారు. అన్నాడీఎంకే కూటమిలో పళనిస్వామి తప్ప మరో జనాకర్షక నేత లేకపోవడం మైనస్ గా మారినట్లు సర్వేలో తేలింది. బీజేపీ కారణంగా మైనార్టీ ఓటర్లు డీఎంకే కూటమివైపు మొగ్గుతున్నారని తేలింది. అలాగే ఆది ద్రవిడార్ వర్గం ఓటర్లు అన్నాడీఎంకేపై అసంతృప్తిగా ఉన్నారని, ముదలియార్, నాయుడు, వెల్లలార్, అరుంధతియార్, కల్లార్, ముథరియార్ వర్గాలు డీఎంకే కూటమికి గట్టిగా మద్దతిస్తున్నట్లు తేలింది. టీవీకే రాకతో మత్సకార ఓట్లు అన్నాడీఎంకేతో చీలిపోతున్నాయని, కొంగు వెల్లలార్, వన్నియార్ వర్గాలు మాత్రం అన్నాడీఎంకేతోనే ఉన్నట్లు తేలింది. మిగతా వర్గాలన్నీ డీఎంకేకు మద్దతిస్తున్నట్లు తేలింది.

# ప్రభుత్వం మారినా మారని ఉద్యోగుల, ఉపాధ్యాయుల బ్రతుకులు




అమరావతి, అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శింగనమల మండల శాఖ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతోంది అయినా ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలు జీవితాల్లో మార్పు మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. డి ఏ లు లేవు, ఐ ఆర్ లేదు, పి ఆర్ సి నియామకం కుడా లేదని, ఉపాధ్యాయ సంఘాలుగా ప్రశ్నించిన నిరసన ధర్నాలు చేసిన ప్రభుత్వంలో కదలిక లేదు పైపెచ్చు ఒకటవ తేదీ జీతం ఇస్తున్నాము కదా అన్న ప్రభుత్వ పెద్దల మాటలు గత పాలకుడి విధానాలనే సుతిమెత్తగా అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు

ఉండ్రాజవరం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం ముగిసినట్లు కస్టోడియన్ రూట్ ఆఫీసర్, వేలివెన్ను సెంటర్ల సిటింగ్ స్క్వాడ్ డిశారదా జ్యోత్స్న తెలిపారు. ఎనిమిది ప్రభుత్వ, మూడు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులకు మండలంలో మొత్తం ఐదు సెంటర్ల లో పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మార్చ్ 21న నిర్వహించాల్సి ఉండగా, రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇంగ్లీషు పరీక్ష గురువారం నాటికి వాయిదా పడినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలన్నీ ప్రశాంతవాతావరణంలోపూర్తయ్యాయని, విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## ఏమార్చుతున్నారు

దేశ ఆర్థిక పరిస్థితిని వివరించి, రానున్న కాలంలో ప్రభుత్వం అనుసరించబోయే విధానాన్ని సూచించే ఎకనామిక్ సర్వే లో కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను మభ్యపుచ్చి ప్రజలను ఏమార్చాలని ప్రయత్నించడం తగదు. వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ఒకటి రెండు రోజుల ముందు పార్లమెంటుకు సమర్పించే ఆర్థిక సర్వే సర్కారు విత్త విధానాలకు సంబంధించిన కీలక డాక్యుమెంటు. కాబట్టి ఉన్నదున్నట్టు ప్రజలకు వివరించడం పాలకుల బాధ్యత. కానీ భారత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న సమస్యలు ఆంతరంగికమైనవి కావని, అంతర్జాతీయ, భౌగోళిక రాజకీయాలకు సంబంధించినవి కాబట్టి అవేవీ ప్రభుత్వ నియంత్రణలో ఉండవని ఆర్థిక మంత్రి చేతులెత్తేయడం ఘోరం. 'మన దేశం దశాబ్దాలుగా అత్యంత బలమైన స్థూల ఆర్థిక పనితీరును కనబరచింది' అని నిర్మలమ్మ చెప్పారు కానీ అది స్వాతంత్ర్యానంతరం దశాబ్దాలుగా నిర్మించుకున్న ప్రభుత్వరంగ పరిశ్రమలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ వంటి వాటివల్లనే అని స్పష్టీకరించి వుండాల్సింది. వచ్చే ఏడాది భారత జిడిపి వృద్ధి రేటు 6.4 శాతానికి పడిపోతుందని ఐఎంఎఫ్, 6.5 శాతం వృద్ధి రేటు ఉండవచ్చునని ప్రపంచబ్యాంక్ చెప్పాయి. అంతేగాక మన జాతీయ గణాంక వ్యవస్థను ఐఎంఎఫ్ ఇటీవల ప్రశ్నిస్తూ జిడిపి డేటా విశ్వసనీయంగా లేనందున 'సి' గ్రేడ్ ఇచ్చింది. అయినాగానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 7.4 శాతంగా అంచనా వేయగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.8-7.2 శాతంగా వుంటుందని ఆర్థిక సర్వే అంచనా వేయడం దారుణం. ప్రస్తుతం దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న అంశం రూపాయి విలువ. చరిత్రలో మొదటిసారిగా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 92కు చేరింది. అయినప్పటికీ ఈ పరిణామం ఆర్థిక వ్యవస్థ పనితీరును ప్రతిబింబించడం లేదంటూ సమర్థించుకోవడం బుకాయింపే! అలాగే గ్రామీణ పేదల్ని తీవ్రంగా ప్రభావితం చేసే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడాన్ని సర్వే సమర్థించడం మరో వంచన. పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్ దోపిడికి అనువుగా తెచ్చిన లేబర్ కోడ్స్ గురించి గొప్పగా అభివర్ణించడం తడి గుడ్డతో గొంతు కొయ్యడమే!

అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర కలిగిన అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార పదార్థాల వినియోగం పెరుగుతుండటంపై ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేయడం, ఉదయం 6గంటల నుండి రాత్రి 11గంటల వరకు జంక్‌ఫుడ్ ప్రకటనలపై నిషేధం విధించాలని ఆర్థిక సర్వే సూచించడం బాగానే అనిపిస్తుంది. అయితే అవి ఆచరణలో ఎలావుంటాయో వేచి చూడాలి. సోషల్ మీడియాకు దూరంగా పిల్లల అలవాట్లను రూపొందించడంలో, ఆన్‌లైన్‌లో హానికరమైన సమాచారం అందుబాటులోకి రాకుండా నిరోధించడానికి, పిల్లలకు విద్యా సంబంధమైన సమాచారాన్ని అందుబాటులో వుండేలా చూసేందుకు అవసరమైన సులభతరమైన పరికరాలను ప్రోత్సహించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని సర్వే సూచించడం మంచిదే. యుపిఎ-1 పాలనలో వామపక్షాల ఒత్తిడితో వచ్చిన ప్రజానుకూల చట్టాల్లో ఉపాధి హామీ, అటవీ హక్కులు, విద్యాహక్కు, సమాచార హక్కు వంటివి పేర్కొన దగినవి. ఉపాధి హామీ చట్టాన్ని ఇప్పుడు జీవం లేకుండా చేస్తున్నారు. విద్యా హక్కు, అటవీ హక్కుల చట్టాలనూ నిర్వీర్యం చేశారు. ఇక సమాచార హక్కు చట్టాన్ని కూడా అచేతనం చేయాలన్న ప్రయత్నంలో భాగంగానే ఆర్‌టిఐ చట్టాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందన్న ఆర్థిక సర్వే భాషణ.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన జిడిపిలో 4.4 శాతం ద్రవ్య లోటు లక్ష్యాన్ని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందంటూనే ప్రభుత్వ వ్యయాలు పరిమితులకు లోబడి వుంటూ రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణను పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొనడం దారుణం. అంటే కేంద్ర ప్రభుత్వ ద్రవ్య లోటు ఎంతైనా ఫర్వాలేదు కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ద్రవ్య నియంత్రణ (ఎఫ్ఆర్‌బిఎం) చట్టానికి లోబడి వుండాలని నిర్బంధించడం రాజ్యాంగ ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడవడమే! అక్కడితో ఆగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అందునా మహిళా పథకాలపై అక్కసు వెళ్లగక్కడం అమానుషం. దేశ ఆర్థిక పరిస్థితిపై అసత్యాలు, అర్ధ సత్యాలతో మభ్యపుచ్చే ఆర్థిక సర్వే ప్రాతిపదికగా రూపొందే బడ్జెట్ కూడా ప్రజలను వంచించేదిగానే ఉండవచ్చు.

## జగ్గయ్యపేట పట్టణంలో రూ. 9,50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట అమృత్ తెలంగాణ: జగ్గయ్యపేట పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, తమ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తులు పంపించారు. దీనితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 9,50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),శ్రీరాం చిన్నబాబు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమీ నాయకులు పాల్గొన్నారు.




## ఆర్థిక విషయాలు నేర్పండిలా!



ఎదిగే పిల్లలకు క్రమశిక్షణ, బయటి ప్రపంచం గురించి చెప్పటంతో పాటు పర్సనల్ ఫైనాన్స్ గురించి కూడా చెప్పాలి. మారుతున్న ప్రపంచం దృష్ట్యా టీనేజ్ పిల్లలకు డబ్బు పట్ల ఎలాంటి ప్రణాళికలు చేసుకోవాలో తెలియ చేయాల్సిన అవసరం పేరెంట్స్‌కు ఉంది.

పిల్లలు కొన్ని లక్ష్యాలు సెట్ చేసుకునేలా చూడాలి. దానివల్ల హార్డ్‌వర్క్ చేస్తారు. ఫలితంగా మంచి విజయాన్ని సాధిస్తారు. ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులను చూపించి ఎదిగే పిల్లలకు ఉదాహరణలు ఇవ్వాలి. దీని వల్ల ఎదిగే పిల్లలు సులువుగా అర్థం చేసుకుంటారు. డబ్బులు ఊరికే రావు అని చెప్పాలి. ముఖ్యంగా సేవింగ్ కల్చర్ తెలియజేయాలి. సంపాదించే వయసొచ్చాక కనీసం నెలకు పదిహేను శాతం దాచిపెట్టుకోవాలి.. అందుకే ఆదా చేయటం అలవాటు చేసుకోవాలని నిరంతరం ఎదిగే పిల్లలకు చెబుతుండాలి.ఆదా చేయటంతో పాటు, దాన్ని పెట్టుబడి రూపాల్లోకి మళ్లించాలని చెప్పాలి. మ్యూచువల్ ఫండ్స్, బంగారం, బాండ్స్, బీమా.. ఇలా ఇన్వెస్ట్ చేస్తే వాటి ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పాలి. ఆదా చేసిన డబ్బును ఎలా ఓ బడ్జెట్‌గా క్రియేట్ చేసుకుని.. ఎలా ఇన్వెస్ట్ చేయాలో క్షుణ్ణంగా చెప్పాలి.చిన్నవయసులోనే జీవిత బీమా, ఆరోగ్య బీమా అవసరాన్ని పిల్లలకు చెప్పాలి. ఉద్యోగం వచ్చిన వెంటనే సంపాదనను ఎలా మలచుకోవాలో ముందుగానే చెప్పాలి. టీనేజ్‌లోనే వీటిపై అవగాహన పెంచాలి.వాళ్ల ఆలోచన దృక్పథాన్ని మార్చాలి. ఆర్థిక ఆలోచనలే కాదు.. వాళ్లంతకు వాళ్లు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే కాన్ఫిడెంట్ ఇవ్వాలి. ఆ కాన్ఫిడెంట్ డబ్బుతోనే వస్తుందని ప్రాక్టికల్‌గా చెప్పాలి.ఎమర్జెన్సీ ఫండ్ ఖచ్చితంగా ఉండాలని తెలియజెప్పాలి. పర్సనల్ ఫైనాన్స్ విషయాలు యుక్తవయసులో చెబితే ఏం ఉపయోగం ఉంటుందని అనుకోకూడదు. ఇలాచేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.ఆర్థిక అంశాలకు సంబంధించిన పుస్తకాల్ని, మ్యాగజైన్స్‌ను చదివేటట్లు ప్రోత్సహించాలి.

## పట్నం వదిలి పల్లె బాట



ఓ గిరిజన యువతి నుంచి వచ్చిన అభ్యర్థన... సురభి యాదవ్ ఆలోచనల్ని మార్చేసింది. తన చదువు తన చుట్టూ ఉన్నవారికి కూడా ఉపయోగపడాలనే సంకల్పం... ఆమెను సామాజిక చైతన్యం వైపు నడిపించింది. అట్టడుగు వర్గాల మహిళలకు నైపుణ్య శిక్షణలిచ్చి... ఉన్నత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సురభి ప్రయాణం ఇది..."సాఝీ సప్నే'... రెండేళ్ల కిందట నేను నెలకొల్పిన స్వచ్ఛంద సంస్థ ఇది. అణగారిన వర్గాలకు చెందిన గ్రామీణ మహిళల కలలను నిజం చేసే ఉద్దేశంతో ప్రారంభించాను. ముందు నుంచి నాకు సామాజిక సేవ చేయాలని ఉన్నా... ఈ సంస్థకు రూపం ఇవ్వడానికి కారణం మాత్రం ఒక మారుమూల పల్లెటూరి గిరిజన అమ్మాయి. పేరు పూలా కుమారి. బిహార్‌లోని కత్రాసిన్ ప్రాంతం తనది. రెండేళ్ల కిందట... కరోనా విజృంభిస్తున్న సమయం... కొవిడ్ సహాయక చర్యల్లో భాగంగా నేను ఆ ప్రాంతానికి వెళ్లాను. అప్పుడు నాకు ఒక యువతి తారసపడింది. 'అక్కా... ఫోన్ ద్వారా అయినా పర్లేదు... నాకు చదువు చెప్పండి. ఎలా చెప్పినా నేను నేర్చుకొంటా' అంటూ ఆ యువతి నన్ను అభ్యర్థించింది. ఏదో సాయం చేయమనేవారే తప్ప అలా నన్ను ఎవరూ చదువు చెప్పమని అడగలేదు. ఆశ్చర్యం అనిపించింది. తన అభ్యర్థన నా ఆలోచనా విధానాన్నే మార్చేసింది. నేను పయనించాల్సిన మార్గమేమిటో చూపించింది. ఒక్క శాతం కన్నా తక్కువ... అధ్యయనంలో మాకు తెలిసిందేమిటంటే... పూలా కుమారి కమ్యూనిటీలో అక్షరాస్యతా శాతం ఒకటి కన్నా తక్కువ. అలాంటి నేపథ్యం నుంచి వచ్చిన తనకు సాధించాల్సిన కలలు ఎన్నో ఉన్నాయి. ఆ కలలు నెరవేరవని తెలిసి... వాటిని అణచిపెట్టుకుంది.




## హైదరాబాదీ ధమ్ బిర్యానీ



కావలసిన వస్తువులు : 1. కేజికి సరిపడా కుండ (లేదా) పాత్ర. 2. మరో పెద్ద పాత్ర, 3. రంధ్రాలు ఉన్న గిన్నె (లేదా) కాటన్ చీర, 4. బకెట్.

కావలసిన పదార్థాలు : బియ్యం-అర కేజి, చికెన్-అర కేజి, కారం-3 టీస్పూన్లు, ఉప్పు-తగినంత, పసుపు-అర టీస్పూన్, గరం మసాల (లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, సాజీర) పొడి-2 టీస్పూన్లు, పెరుగు -2 కప్పులు, నిమ్మకాయలు-4, పచ్చిమిర్చి-5, పుదీన-2 కట్టలు, కొత్తిమీర-3 కట్టలు, జాజికాయ-సగం, జాపత్రి-కొద్దిగా, లెమన్ కలర్-1 టీస్పూన్, నూనె-పావు కిలో, ఉల్లిపాయలు- చిన్నవి 4.

తయారుచేయు విధానం : ముందుగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి నీరు లేకుండా చేసి కుండలో లేదా పాత్రలో వేయాలి. దానికి ఉప్పు, కారం, గరం మసాల, పసుపు, పెరుగు, నిమ్మరసం చేర్చి చికెన్ ముక్కలకు పట్టేలా బాగా కలపాలి. మిర్చి, పుదీన, కొత్తిమీర, జాజికాయ, జాపత్రి మిక్సీలో వేసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఇందులో అవసరమైతే కొద్దిగా నీరు పోయవచ్చు. తర్వాత ఈ మిశ్రమాన్ని కూడా చికెన్ ఉన్న పాత్రలో వేసి బాగా కలపాలి. పాత్ర పైన మూత పెట్టాలి. తర్వాత ఉల్లిపాయలను సన్నగా, పొడవు ముక్కలుగా తరిగి, వాటిని నూనెలో దోరగా వేయించి తీసి ప్లేటులో ఉంచుకోవాలి. తర్వాత బియ్యం శుభ్రంగా కడిగి ఉంచుఓవాలి. ఓ పెద్ద పాత్ర స్టవ్‌పై పెట్టి అందులో ఎసరుకు సరిపడా నీరు పోయాలి. ఆ నీరు మరిగిన తర్వాత చెక్క, యాలకులు, లవంగాలు, ఉప్పు వేసి, ఆపైన కడిగి ఉంచుకున్న బియ్యం కూడా వేసి, రెండు నిమిషాలు మాత్రమే ఉడికించి రంధ్రాలు ఉన్న పాత్రలోగాని లేదా బట్టలోగాని పోసి వడగట్టాలి. నీరంతా పోయిన తర్వాత ఆ బియ్యాన్ని చికెన్ ఉన్న పాత్రలో సమతలంగా ఒక పొరలాగ పోయాలి. దీనిపైన వేయించి ఉంచిన ఉల్లిపాయలు మరో పొరలాగ పోయాలి. మళ్ళీ కొద్దిగా బియ్యం, ఆపైన ఉల్లిపాయలు.. అవి అయిపోయే వరకు ఇలా పొరలు పొరలుగా పోసి ఉల్లిపాయలు వేయించగా మిగిలిన నూనెను పాత్ర అంతటా కలిసేలా పోయాలి. తర్వాత లెమన్ కలర్‌ను కాసిని పాలలో కలిపి పాత్రలో అక్కడక్కడ బియ్యంపై పోయాలి. గోధుమ పిండిని ముద్దగా చేసి దీన్ని పాత్ర చివర్ల చుట్టూ అంటించి మూతను గట్టిగా బిగించి స్టవ్‌పై ఉంచాలి. అయిదు నిమిషాలపాటు పెద్ద మంటపై ఉంచి, మళ్ళీ మంటను తగ్గించాలి. 20-25 నిమిషాలపాటు ఉడికించిన తర్వాత బిర్యానీ పాత్ర నుంచి పొగలు రావడం మొదలవుతుంది. మూత తెరిచి పొడవాటి గరిటెతో పాత్ర అడుగున ఉన్న చికెన్ ముక్కను బయటికి తీసి ఉడికిందో లేదో చూడాలి. చికెన్ ముక్క మెత్తగా ఉడికినట్లయితే హైదరాబాదీ ధమ్ బిర్యానీ తయారైనట్లే.





## మోకాళ్ల నొప్పులకు ఆపరేషన్‌లేని ఆధునిక చికిత్స!



దక్షిణ భారతదేశంలోనే ప్రప్రథమంగా మోకాళ్ల నొప్పులకు మోకాళ్ల మార్పిడి అవసరం లేకుండా సమర్థమైన ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా చికిత్స! వయసు మళ్లిన వాళ్లలో సాధారణంగా కనిపించే సమస్య మోకాళ్ల నొప్పులు. ఈ సమస్య వారిని తీవ్రమైన నొప్పితో వారి జీవితం పట్ల నిరాశతో కూడిన పరిణామాలకు దారి తీస్తుంది. అటువంటి క్లిష్ట పరిస్థితులకు వారి మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందే విధంగా నూతన వైద్యవిధానం ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా (పీఆర్‌పీ) ఇపియాన్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ (హైదరాబాద్) అందుబాటులోకి తెచ్చింది. ఈ చికిత్సా విధానంలో పేషెంట్ రక్తంలోని ప్లాస్మాను సంగ్రహించి ఈ సమస్యతో బాధపడుతున్న వారి మోకాలు భాగంలో ప్రవేశపెట్టి చికిత్స చేస్తారు. పీఆర్‌పీ చికిత్సతో ఎవరికి లాభం?వయసుతో సంబంధం లేకుండా పీఆర్‌పీ చికిత్సా విధానంతో ఎవరైనా లబ్ది పొందవచ్చు. మోకాళ్ల నొప్పులు మనం ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్య. ముఖ్యంగా 45 ఏళ్ల వయసు, అంతకుమించి పైబడిన వారిలో ముఖ్యంగా వృద్ధుల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. యువకుల్లో అత్యధికంగా క్రీడాకారుల్లో, గాయాలతో మరియు అధిక బరువుతో బాధపడే స్థూలకాయుల్లో మోకాళ్ల నొప్పి సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. మోకాళ్ల నొప్పితో బాధపడుతున్నవారు వయసుతో సంబంధం లేకుండా పీఆర్‌పీ చికిత్సా విధానంతో లబ్ధి పొందవచ్చు. పీఆర్‌పీ చికిత్స ఎలా పని చేస్తుంది?ప్లేట్‌లెట్స్ శరీరంలో ఉండే చిన్న కణాలు. ఇవి రక్తం గడ్డకట్టే ప్రక్రియలో పాల్గొంటాయి. దెబ్బతిన్న ప్రదేశంలోకి ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా ఇంజెక్ట్ చేసిన తర్వాత వృద్ధికారకాలు ప్రేరేపించబడతాయి. ఈ విధంగా మొత్తం కణజాలం మళ్లీ పునరుత్పత్తి కాబడుతుంది. పీఆర్‌పీ చికిత్స వల్ల లాభాలు!పీఆర్‌పీ చికిత్స కేవలం 30 నిమిషాల్లో పూర్తి అవుతుంది. మోకాళ్ల మార్పిడి తరహాలో నొప్పి కానీ, రక్తస్రావం కబానీ ఈ చికిత్సా విధానంలో ఉండవు. పీఆర్‌పీ చికిత్స పొందిన రోగులు ఎటువంటి ఇబ్బంది లేకుండా చికిత్స పూర్తయిన వెంటనే ఇంటికి వెళ్లిపోవచ్చు. ఈ చికిత్స ప్రధాన ప్రయోజనం ఏంటంటే, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చిన్న ఇంజెక్షన్ ద్వారా ఈ సమస్య నుంచి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఈ చికిత్స ప్రారంభం నుంచే నొప్పి తగ్గుముఖం పట్టి, మీ పనిని పునరుద్ధరించుకోవచ్చు. మోకాలు చికిత్స కోసం ఉన్న ఇతర చికిత్సా పద్ధతులు ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా విధానం కంటే సమర్ధవంతమైనదని నిరూపించబడలేదు. దీనికి బెడ్ రెస్ట్ అవసరం లేదు. ఇది మోకాలి కీళ్ల సమస్యలను నివారించడానికి మరియు మోకాలి నొప్పిని తొలగించడానికి సహజమైన మార్గం. పీఆర్‌పీ లాంటి ఆధునిక చికిత్సా విధానం అందుబాటులోకి తెచ్చిన ఇపియాన్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో మోకాలి నొప్పులు, నడుము నొప్పి, మైగ్రెయిన్ తలనొప్పి, స్పాండిలైటీస్, సయాటికా మరియు అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులకు సర్జరీ అవసరం లేని ఆధునిక చికిత్సలు లభిస్తాయి.

## మహిళల్లో గుండె సమస్యలు!



మహిళల్లో గుండె సమస్యలు! పురుషులతో పోలిస్తే మహిళలకు గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ అనేది అపోహ. మహిళల్లో కనిపించే గుండె సమస్యల తాలూకూ లక్షణాల్లో కూడా అపోహలు ప్రచారంలో ఉన్నాయి. వాటికి విశ్లేషణాత్మకమైన వివరణ ఇస్తూ, ఆ అపోహలను పటాపంచలు చేస్తున్నారు వైద్య పరిశోధకులు. అవేమిటంటే....

అపోహ: గుండె జబ్బులు పురుషులకే పరిమితం!

నిజం: మహిళల్లో, పురుషుల్లో గుండె జబ్బులు సమాన స్థాయిలో ఉంటాయి. హార్ట్ ఫెయిల్యూర్, గుండెపోటు, హైపర్‌టెన్షన్ లాంటి గుండె సమస్యలు ఇరువురికీ తలెత్తే అవకాశాలు సమానంగా ఉంటాయి.

అపోహ: గుండె సమస్య స్త్రీపురుషుల్లో ఒకే రకంగా ఉంటుంది.

నిజం: మహిళల్లో గుండె జబ్బు పురుషులకు భిన్నంగా ఉంటుంది. గుండె రక్తనాళాల్లో పేరుకునే కొవ్వు ఇరువురిలో భిన్నంగా కనిపిస్తుంది. అలాగే ఆ కొవ్వు ప్రభావం కూడా స్త్రీపురుషుల్లో వేర్వేరుగా ఉంటుంది. మహిళల్లో గుండె పోటును సులువైన రక్త పరీక్షతో కనిపెట్టే వీలుంది. పరిమాణంలో వీరి గుండె చిన్నదిగా ఉండడం మూలంగా, గుండె పోటుతో గుండె డ్యామేజి అయినప్పుడు శరీరం 'ట్రొపోనిన్' అనే ప్రొటీన్‌ను తక్కువ పరిమాణంలో రిలీజ్ చేయడమే ఇందుకు కారణం. ఈ ప్రొటీన్‌ను రక్త పరీక్షతో కనిపెట్టి, గుండెకు జరిగిన నష్టాన్ని తేలికగా అంచనా వేసే వీలుంది. అయితే గుండె పోటు వచ్చిన మహిళలకు, పురుషులకు చేసే పరీక్షలను చేయడంతో, వారి గుండె జబ్బులను కనిపెట్టడంలో, చికిత్స అందించడంలో ఆలస్యం జరుగుతోంది.

అపోహ: మహిళల్లో దవడ నొప్పి, పొట్టలో నొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం లాంటి లక్షణాలు తప్ప, ఛాతి పట్టేయడం, ఛాతిలో నొప్పి లాంటి సర్వసాధారణ లక్షణాలు కనిపించవు.




## క్రియాయోగాన్ని ప్రపంచానికి అందించిన దూత




హైదరాబాద్: సమకాలీన యుగంలో యోగ విజ్ఞానశాస్త్రం వల్ల కలిగే ప్రయోజనాలను ఆధునిక ప్రపంచం మరింత ఎక్కువగా గుర్తిస్తోంది. అన్ని దేశాలలోనూ యోగం సార్వజనీన ఆదరణ పొందిందని, ఆచరణ యోగ్యమైనదిగా గుర్తించబడిందనే వాస్తవానికి జూన్ 21 వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవడమే ఒక తార్కాణం. ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కళాఖండంగా కొనియాడబడిన ఒక యోగి ఆత్మకథ పుస్తక రచయిత అయిన పరమహంస యోగానంద, యోగంలోని నిగూఢమైన విషయాలను, దాని సాధనను తూర్పు దేశాలకు మాత్రమే పరిమితం చేయవలసిన అవసరం లేదనే యథార్థం గురించి పాశ్చాత్య దేశాలకు తెలియజేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఆయన చేసిన యోగధ్యాన బోధనలు విస్తృతంగా గ్రహించబడి చివరికి మిగిలిన ప్రపంచమంతా వ్యాప్తి చెందాయి. నేడు యోగానంద పడమటి దేశాలలో యోగ పితామహులుగా గుర్తింపు పొందారు. యోగం అనే పదానికి అర్థం 'ఐక్యత' (భగవంతునితో). పరమాత్మతో అటువంటి కలయిక ప్రతి ఒక్క మానవుడిలో సహజసిద్ధమైనది, మరియు అది అతడి ఉన్నతమైన లక్ష్యం కూడా అనే వాస్తవాన్ని మహాత్ములందరూ స్వీకరించారు. యోగము మరియు సహజంగా ఆ లక్ష్యానికి దారితీసే దాని మార్గమైన ధ్యానాభ్యాసం, మానవుడు పరమాత్మునితో అటువంటి అనుసంధానం పొందగలిగే ఏకైక పద్ధతి. నేడు ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు, యోగం కేవలం ఒక శారీరక వ్యాయామాల సమూహం మాత్రమే కాదని, వాస్తవమైన ఆంతరిక విజయాలకు దారితీసే మార్గాన్ని చూపిస్తుందని, ఆ మార్గం చివరికి ఆత్మసాక్షాత్కారమనే లక్ష్యానికి నడిపిస్తుందని కనుగొంటున్నారు. సాటిలేని మహర్షి అయిన పతంజలి తన గ్రంథంలో తెలియజేసిన అష్టాంగయోగ మార్గాన్ని అనుసరించిన వ్యక్తి, గొప్ప మహాత్ములందరి ప్రకారం, అంతిమ లక్ష్యాన్ని తప్పక సాధిస్తాడు. క్రియాయోగం గురించి భగవద్గీత ప్రత్యేకంగా పేర్కొందిబీ అంతేకాక యోగి అత్యున్నత ఆధ్యాత్మిక యోధుడని, అతడు కాని యోగ సాధనను కొనసాగిస్తూ ఉంటే, అంతిమంగా భగవంతుడిని కనుగొంటాడనే వాస్తవాన్ని నొక్కి చెప్పింది. క్రియాయోగం యోగంలోని ఒక ప్రత్యేకమైన విభాగంబీ దీనిని యోగానందజీ ప్రముఖంగా చూపించి, తన బోధనల ద్వారా ప్రపంచం దృష్టికి తీసుకువచ్చారు. క్రియాయోగం ఒక సరళమైన మనో-భౌతిక విధానం, అది మానవ రక్తంలోని కర్బనాన్ని తొలగించి, దానిని ప్రాణవాయువుతో నింపుతుంది. కాని క్రియాయోగం యొక్క నిజమైన ప్రయోజనం దాని ఆధ్యాత్మిక విలువలో ఉంది. ఎందుకంటే అది క్రమబద్ధంగా సాధన చేసే సాధకుని శీఘ్రంగా ఆత్మసాక్షాత్కారం వైపు పురోగమించేందుకు సమర్థునిగా చేస్తుంది. యోగానందగారి గొప్ప గురువైన స్వామి శ్రీయుక్తేశ్వర్ గిరి తన యువ శిష్యుణ్ణి 'జగద్గురువు' పాత్ర పోషించేందుకు సిద్ధం చేయడానికి కారణభూతులయారు. యుక్తేశ్వర్ జీకి ఆయన గురువైన లాహిరీ మహాశయులు క్రియాయోగ దీక్షను ప్రదానం చేశారు.

# చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం - మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం
## - ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం - రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న అమరావతి

అమరావతి, అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ఘట్టం పూర్తయింది. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లుకు రాజ్యసభ కూడా పచ్చజెండా ఊపింది. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో అమరావతికి తిరుగులేని మద్దతు దక్కింది. బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లును కేంద్రమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభ్యుల సమ్మతితో రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ బిల్లుపై చర్చకు ఆమోదం తెలిపారు.

అమరావతికి చట్టబద్ధతకు కాంగ్రెస్, బిజెపి, టిడిపి, ఆప్, తృణమూల్, బి జె డి, జేడీయు, ఆర్జెడి, బిఆర్ఎస్, ఉద్ధవ్ శివసేన పార్టీల ఎంపీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలుగు ప్రజలందరికి ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. రాజధాని కోసం ఉద్యమించిన రైతులు, మహిళలకు సరైన న్యాయం దక్కింది. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది, మరో రాష్ట్రానికి లేదు' అని వెల్లడించారు.

హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి : అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడం రైతుల విజయం. రాజధాని ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారు. రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టతగా ఉంది. అస్పష్టత వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం(వైఎస్ జగన్) మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దుగరాజపట్నం పోర్టు ఇస్తామని హామీ నెరవేర్చలేదు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి. 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు" అని రేణుకా చౌదరి తెలిపారు.




తెలుగుజాతికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ, "రాజధాని కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం తీసుకున్నారు. వికసిత్ భారత్ సాకారం కోసం వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరం ఉంది. రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.

అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, " అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం. అమరావతిని రాజధాని చేయడం ప్రజలందరికీ ఆమోదయోగ్యం. అమరావతికి పూర్తిగా మద్దతు ఇస్తున్నా. అమరావతి ఏపీకి మధ్యలో ఉంటుంది. పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుంది. అమరావతి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని తప్పనిసరిగా వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి' అని అన్నారు.

రాజ్యసభ నుంచి వైఎస్సార్సీపీ వాకౌట్ : అనంతరం వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ," రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తుందనే దానిపై బిల్లులో స్పష్టత లేదు. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై బిల్లులో ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదాపై ప్రస్తుత అధికార పార్టీ ఎప్పుడో మరచిపోయింది. ప్రత్యేక హోదాపై వైఎస్సార్సీపీ మాత్రం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. వేలకువేల ఎకరాలు తీసుకున్నారు, ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు ఇవ్వలేదు. ఈ భూములు చాలదన్నట్లు కొత్తగా మళ్లీ భూముల సేకరణ మొదలుపెట్టారు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రెండేళ్లలోనే సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు." అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలోనే వైఎస్సార్సీపీ వాకౌట్ చేసింది.

అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీల ఎంపీలు మాట్లాడారు. చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ మినహా అమరావతికి 10 పార్టీలు మద్దతు తెలిపాయి. ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు.

బిల్లుపై అన్ని పార్టీల సభ్యల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడంతో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా అమరావతి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బిల్లుకు సభ్యులందరి మద్దతు ఉంది కనుక పాస్ చేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం సభ్యులందరి సమ్మతితో అమరావతికి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ ఆమోదముద్ర వేశారు. సభ్యుల జై అమరావతి, జై భారత్ నినాదాలు సభలో మార్మోగాయి. వేంకటేశ్వరుడి ఆశీస్సులతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వర్ధిల్లాలని ఉపరాష్ట్రపతి రాధాక్రిష్ణన్ ప్రార్థించారు.

అమరావతికి చట్టబద్ధత బిల్లుపై చర్చను మంత్రి నారా లోకేశ్, లోక్‌సభ ఎంపీలు, ముఖ్య నేతలతో కలిసి గ్యాలరీలో కూర్చొని ఆసక్తిగా వీక్షించారు. చర్చ ముగిసి బిల్లు ఆమోదం పొందగానే అంతా లేచి కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

## వరకట్నం హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు

రాజన్న సిరిసిల్ల: అమృత్ తెలంగాణ: రుద్రంగి పోలీస్ స్టేషన్ లో నమోదైన వరకట్నం వేధింపు హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు విధించినట్లు గురువారం సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పేర్కొన్నారు. ఎస్పీ కథనం ప్రకారం...రుద్రంగి గ్రామానికి చెందిన ఏనుగందుల రాజయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కుమార్తె హేమలత (పద్మ)ను అదే గ్రామానికి చెందిన సింగారపు జనార్ధన్‌కు కట్నాలు, కానుకలు ఇచ్చి వివాహం చేశారు. అయితే, వివాహం జరిగిన కొద్ది రోజుల తరువాత అదనపు కట్నం తీసుకురావాలని భర్త సింగారపు జనార్ధన్, ఆడపడుచు సింగారపు శారద, మేనల్లుడు తెడ్డు సాగర్, అలాగే జనార్ధన్ అన్న కుమార్తె సింగారపు దివ్య కలిసి హేమలతను వేధించడం ప్రారంభించారు. ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా, ఇకపై హేమలతను బాగా చూసుకుంటానని జనార్ధన్ హామీ ఇచ్చి, ఆమెను తిరిగి తనతో కాపురానికి తీసుకెళ్లాడు.3 ఏప్రిల్2018 న మళ్ళీ అదనపు వరకట్నం తీసుకొని రావాలని వేధించాడు.అ విషయంలో గొడవ జరుగగా నలుగురు కలిసి హేమలతను కొట్టి చంపాలనే ఉద్దేశంతో రోకలి బండతో తల పైన కొట్టి చంపారు.ఈ కేసు లొ మృతురాలు తమ్ముడు ఏనుగుందుల సతీష్ పిర్యాదు మేరకు అప్పటి రుద్రంగి ఎస్.ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేశారు,

## పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలి: కలెక్టర్

చౌడాపూర్.అమృత్ తెలంగాణ:పదోవ తరగతి విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నతపాఠశాల,అంగన్వాడీ కేంద్రన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదోవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యా యులను అడిగి నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యా యులు బోధించాలని సూచించారు. మధ్యాహ్న భోజనా నికి సంబంధించిన వంటకాల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందజేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన కిచెన్ షెడ్,బాత్ రూమ్ లను వెంటనే నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణులకు అందిస్తున్న పోషక ఆహారం, గుడ్ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

## నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది


బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

## ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది

గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. ధర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com